# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

### బడుగు , బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**ఉప్పునుంతల, మార్చి 5 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నే బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. గురువారం నడింపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని, గత ప్రభుత్వాలు నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూంలు నిర్మిస్తామని హామీలకే పరిమితమైందనీ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిహామీ మేరకు నియోజకవర్గంలో అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి తీరిందని ఎమ్మెల్యే డా. చిక్కుడువంశీకృష్ణ అన్నారు. లబ్ధిదారురులతో నేరుగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతీ పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇంకా నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ తో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మండల పార్టీ అధ్యక్షులు విజయ డైరీ చైర్మన్ నరసయ్య యాదవ్, మాజీ ఎంపీపీ రామనాథం, స్థానిక నాయకులు అధికారులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ


# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట




ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సతీమణి

## పేదల సొంతింటి
# కల నెరవేరింది

### కౌకుంట్ల మండలంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభం

### ఎమ్మెల్యే సతీమణి కవిత మధుసూదన్ రెడ్డి

**దేవరకద్ర, మార్చి 5 ప్రభాతవార్త:** పేదల సొంతింటి కల నెరవేరిందని దేవరకద్ర ఎమ్మెల్యే సతీమణి కవిత మధుసూదన్ రెడ్డి అన్నారు. కౌకుంట్ల మండల కేంద్రంలోని రాజమురి బాలేశ్వరి ఆంజనేయులు ఇందిరమ్మ గృహప్రవేశానికి దేవరకద్ర ఎమ్మెల్యే సతీమణి కవిత మధుసూదన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే సతీమణిని ఇందిరమ్మ లబ్ధిదారులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అనేకమంది లబ్ధిదారులకు ఇల్లు అందుతున్నాయని, దీంతో ఏళ్ల తరబడి ఎదురుచూసిన పేదల ఆశలు నెరవేరుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ప్రజలకు మరింత సంక్షేమం అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. పదేళ్లు పాలించిన బారాస ప్రభుత్వం ఒక్క ఇంటిని పేదలకు మంజూరు చేయలేదన్నారు. ఎన్నికల హామీలకు – మిగతా4లో..

# 99రోజుల ప్రణాళిక

- నేడు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక నిర్వహణపై ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సన్నాహక సమావేశం హాజరుకానున్న జిల్లా ఇంచార్జి మంత్రి, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు
- జూన్ 12 వరకు ప్రజాపాలన
- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు
- అన్ని శాఖలు సమన్వయంతో షెడ్యూల్డ్ ప్రకారం రోజు వారీ కార్యక్రమాలు
- పకడ్బందీగా అమలు చేయాలి
- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ కుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 5 ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సదస్సులోని ఆదేశాల మేరకు మార్చి 6నుండి జూన్ 12 వరకు నిర్వహించనున్న 99రోజుల ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై కలెక్టర్ ఖుష్బూ గుప్తా గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి అమలు చేసేందుకు "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని , నిర్దేశించిన తేదీల ప్రకారం రోజూ వారీ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై ఈ నెల 6న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సన్నాహక సమావేశాన్ని మహబూబ్ నగర్ లో నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా వివిధ శాఖల ద్వారా నిర్వహించే కార్యక్రమాలలో గ్రామస్థాయి మొదలుకొని జిల్లా స్థాయి వరకు ప్రజా ప్రతినిధులు అందరిని భాగస్వామ్యం చేయాలని చెప్పారు. ప్రభుత్వ షెడ్యూల్డ్ ప్రకారం ఆయా శాఖల అధికారులందరూ తమకు నిర్దేశించిన తేదీల్లో క్షేత్ర స్థాయిలో నిబద్ధతతో, బాధ్యతగా కార్యక్రమాలు పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా వివిధ అంశాలపై కార్యక్రమాలు నిర్వహించనున్నదని, ఇందులో ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత, ఫైల్స్ క్లియరెన్స్, ఆరోగ్యం, విద్య సంక్షేమం, వ్యవసాయం, మహిళలు, యువత, క్రీడలు, పర్యావరణం, డ్రగ్స్ నివారణ, రహదారి భద్రత తదితర అంశాలపై షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించే గ్రామసభలు, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులందరినీ ఆహ్వానించి వారిని భాగస్వామ్యం చేయాలని చెప్పారు. ఆయా శాఖల అధికారులు వారి శాఖల ద్వారా చేపట్టే ప్రత్యేక పనులను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కోరారు. వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అమలు చేసిన కార్యక్రమాలు చేపట్టనున్న కార్యక్రమాలు వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఆరోగ్య కార్యక్రమాలు, ప్రత్యేకించి హెచ్ పి వి వ్యాక్సినేషన్, సోలార్ విద్యుత్ , జిల్లాలో అక్షరాస్యత శాతం పెంచే కార్యక్రమాలు, పిల్లలకు గుణాత్మక విద్య అందించడం, డ్రగ్స్ నివారణ, రోడ్డు ప్రమాదాల నివారణ, జాబ్ మేళా నిర్వహణ, పర్యావరణంలో భాగంగా నర్సరీల పంపకం, వివిధ పథకాల కింద ఇప్పటివరకు లబ్ధిదారులకు చేకూర్చిన లబ్ది వంటి వాటిని గ్రామ సభలలో వివరించడం, యువజన వారోత్సవంలో భాగంగా నిర్వహించే మండల స్థాయి కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారులు భాగస్వాములు కావాలని, అలాగే అరైవ్ అండ్ అలైవ్ కార్యక్రమాల వంటివి నిర్వహించాలని చెప్పారు. ఈనెల 6 నుండి 15 వరకు అన్ని ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాలలో శానిటేషన్ కార్యక్రమాలతో పాటు, ఫైల్ క్లియరెన్స్ కార్యక్రమాలు చేపట్టాలని, పెండింగ్ ఫైల్స్ సెక్షన్ వారీగా ఆయా శాఖల్లో లిస్ట్ రూపొందించి క్లియర్ చేయాలని అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సందర్భంగా ఆయా శాఖల వారిగా సాధించిన అభివృద్ధిపై ప్రజలందరికీ తెలియజేయాలని, అన్ని కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం ఉండాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు తమకు సంబంధించిన షెడ్యూల్డ్ ప్రకారం ఆయా రోజుల్లో చేపట్టే కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నోడల్ అధికారిగా, మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి నోడల్ అధికారిగా కార్యక్రమాలు ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని షెడ్యూల్ వారీగా రోజూ వారీ కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా అంశాల వారీగా నిర్వహించాల్సిన పనులపై సంబంధిత శాఖల అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇంచార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ , రెవెన్యూ అదనపు కలెక్టర్ జెఎల్‌బి హరిప్రియ, ఆర్‌డిఓ నవీన్, మున్సిపల్ కమిషనర్ లు, జిల్లా అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



హాజరైన అధికారులు

# తూముకుంట వాగును ఊడ్చేస్తున్న ఇసుక మాఫియా

### డబ్బులు ఇస్తున్నాం.. ఇసుక తోడుకుంటున్నాం

### అంటున్న ఇసుక మాఫియా

### ఆన్లైన్ పేరుతో కొనసాగుతున్న దందా

### చోద్యం చూస్తున్న మైనింగ్ రెవెన్యూ అధికారులు



తూముకుంట వాగులో అక్రమంగా ఇసుకను ట్రాక్టర్లలో తోడేస్తున్న కూలీలు

**వీపనగండ్ల మార్చి 5, ప్రభాతవార్త:** తూముకుంట వాగులోని ఇసుకను మూడు పూవులు ఆరు కాయలుగా ఇసుక మాఫియా తోడేసుకుంటున్న మైనింగ్ అధికారులు రెవెన్యూ అధికారులు మాత్రం చోద్యం చూస్తూ ఊరుకుంటున్నారు. తప్ప వాటిని అరికట్టే పరిస్థితి లేకపోలేదు ఇది ఆ గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ కనుసన్నలలో దాదాపు 35 ట్రాక్టర్లకు పైగా ఉదయము రాత్రిపూటలలో ఎలాంటి పర్మిషన్లు లేకుండా ఇసుకను చిన్నంబావి వీపనగండ్ల మండలాలకు యదేచ్ఛగా దాదాపు 100 మంది కూలీలతో ట్రాక్టర్లకు తోడేస్తూ నడుపుకుంటున్నారు. దీనికి ఎలాంటి పర్మిషన్లు అక్కరలేదు వారు చెప్పిందే అధికారులు వినాలి . ఈ విధంగా మండలంలోని తూముకుంట వాగులో ఉన్న ఇసుకను తోడేస్తున్నారు మంగళవారం నాడు బుధవారం నాడు ఆ వాగు నుండి 30 ట్రాక్టర్లుకు కూలీలతో పెట్టి ఎలాంటి పర్మిషన్లు లేకుండా ఇసుకను తోడేసుకున్న వైనం కానవచ్చింది. ఇసుక గ్రామ సమీపంలోని దేవాలయం వెనకాల జాలు బావి తాండకు పోయే రోడ్డు బ్రిడ్జి మధ్య జూరాల ప్రధాన సాగునీరు కాలువ అయిన బ్రిడ్జి మధ్యలో ఉన్న ఇసుకను ట్రాక్టర్లకు వేసి దాదాపు 5వేల వరకు ట్రాక్టర్ చొప్పున అమ్ముకుంటున్నారు అంతేగాక జాలితో సన్నా ఇసుక పట్టి ట్రాక్టరు 7500 వరకు అమ్ముకుంటున్నారు. అయితే దొడ్డి తీసుకకు రేటు నిర్ణయించి ఏకంగా వాగులోనే సన్నాయిస్గా తయారు చేస్తున్నారు. ఈ రకంగా వాగు నుండి ఇసుక తోడి వేయడం వల్ల వాగులోని నీటి జలాలు అడుగంటిపోయి రైతులు సాగునీటి కోసం వాడుకోవడానికి నీరు దొరకడం లేదని దానితో పంటలు ఎండిపోవడం జరుగుతుందని వాగు చుట్టూ పైన ఉన్న పొలాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీన్ని అరికట్టడానికి మైనింగ్ రెవెన్యూ యంత్రాంగం ఉన్నప్పటికీ వారు దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని రైతులు వాపోతున్నారు ప్రభుత్వము ఇసుక తోడుకోవడానికి క్వారీ వేరే దగ్గర చూపించినప్పటికీ ఇసుక మాఫియా కు సంబంధించిన వారు సమీపంలోని బ్రిడ్జిల మధ్యలో చూడడం వల్ల అవి దెబ్బతినే అవకాశం ఉంది అని గ్రామస్తులు చెబుతున్నారు. అంతేగాక గ్రామంలో ట్రాక్టర్ల రాకపోకల వల్ల దుమ్ము ఏర్పడి రోడ్లకు ఇరువైపులా ఉన్న ఇండ్లు ప్రజలు దుమ్ము దూలికి తట్టుకోలేకపోతున్నామని వాపోతున్నారు. ఈ విషయాన్ని గ్రామ పంచాయితీ అధికారులు కూడా ఇందులో జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని గ్రామస్తులు కోరుతున్నారు దీని ద్వారా ప్రభుత్వానికి రెవెన్యూ పరంగా భారీగా నష్టం వాటిల్లుతుందని ఇది కేవలం అధికారుల వల్లే ఈ రకంగా జరుగుతుందని ఇసుక మాఫియాకు వారు వత్తాసు పలుకుతూ – మిగతా4లో..



గురువారం నాడు 9 ట్రాక్టర్లు పట్టుకున్న పోలీసులు

## ప్రజాపాలన పకడ్బందీగా
# అమలు చేయాలి

### మార్చి 6 నుండి జూన్ 12 వరకు నిర్వహించనున్న ప్రజాపాలన

### అధికారులతో దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్

**వనపర్తి, మార్చి 5 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని వనపర్తి జిల్లాల్లో పకడ్బందీగా అమలు చేసి విజయవంతం చేసేందుకు జిల్లా అధికారులు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మార్చి 6 నుండి జూన్ 12 వరకు నిర్వహించనున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుపై గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి విజయవంతం చేయడం జరిగిందని, గ్రామ, పట్టణాల్లో ప్రజలకు లబ్ది చేకూర్చిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పై ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందేవిధంగా చేయడమే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. మార్చి 6 నుండి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులను అందరినీ భాగస్వాములు చేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పరిశుభ్రత, ఫైళ్ళ క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్ అలైవ్, సంక్షేమం, పిల్లల భద్రత, వ్యవసాయం, విద్య, యువత, క్రీడలు, మహిళలు, పర్యావరణం వంటి ప్రభుత్వ రంగాలకు సంబంధించిన 10 థీమ్‌లు ఉంటాయని, ప్రతి థీమ్ కొరకు నోడల్ అధికారులను నియమించనున్నట్లు తెలిపారు. ప్రతి కార్యక్రమాన్ని డాక్యుమెంటేషన్ చేయాలని, పనిచేయక ముందు, పని చేశాక జరిగిన కార్యక్రమ ఫొటోలు, వీడియోలు తీసుకొని డాక్యుమెంటేషన్ చేయాల్సిందిగా ఆదేశించారు. రోజువారీ కార్యక్రమాలు నివేదిక రూపంలో అందజేయాల్సి ఉంటుందని సూచించారు. మార్చి6 నుండి 15వరకు పరిశుభ్రత, ఫైళ్ళ క్లియరెన్స్ అనే థీమ్ ఉంటుందని, మార్చి 6న అన్ని మండలాలు, మున్సిపాలిటీల్లో కార్యక్రమ ప్రారంభోత్సవం నిర్వహించాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు కలిసి ర్యాలీ నిర్వహించడం, పారిశుధ్యం – మిగతా4లో..




మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి



వైద్య విద్యార్థికి రూ.50 వేల చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

# రెడ్ క్రాస్ సేవలు అమోఘం

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

### వైద్య విద్యార్థికి రూ.50వేల చెక్కు అందజేత

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి5 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ అందిస్తున్న సేవలను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. సమాజంలో సేవా కార్యక్రమాలు అత్యంత ప్రాధాన్యత కలిగినవని, అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడం ప్రతి సంస్థ యొక్క ధర్మమని ఆయన పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ – మిగతా4లో..

# విద్యార్థుల భవిష్యత్తుకు పదవ తరగతి ఎంతో కీలకం

**గద్వాల, మార్చి4, ప్రభాతవార్త:** విద్యార్థుల భవిష్యత్తు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకునేందుకు పదోతరగతి ఎంతో కీలకంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లాలోని అన్ని విద్యాసంస్థల 10వ తరగతి విద్యార్థులకు వివిధ సబ్జెక్టుల నిపుణులతో జూమ్ మీటింగ్ ద్వారా ఆయా సబ్జెక్టుల్లోని ముఖ్యాంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షల్లో వచ్చిన మార్కులను పరిశీలించగా ఎక్కువగా గణితం, హిందీ, తెలుగు సబ్జెక్టుల్లో తక్కువ మార్కులు వచ్చాయన్నారు. అలాగే ఆయా సబ్జెక్టుల్లో విద్యార్థులకు వచ్చిన మార్కులను ఆధారంగా చేసుకుని విద్యార్థులను ఏ, బి, సి, డి కేటగిరీలుగా విభజించడం జరిగిందన్నారు. ఈనెల 14 నుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తుండడంతో ప్రధానంగా సి, డి కేటగిరీలలో ఉన్న విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల నుంచి అడిగే ముఖ్యమైన అంశాలను తెలియజేసేందుకు నిపుణులచే అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పరీక్షలకు చాలా తక్కువ సమయం ఉండడంతో విద్యార్థులు గత ఐదు సంవత్సరాలుగా ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షల్లో అడిగిన ప్రశ్న పత్రాలను పరిశీలించి వాటిలో నుంచి ఎక్కువసార్లు అడిగిన ప్రశ్నలను సాధన చేస్తే సి, డి కేటగిరీలలో ఉన్న విద్యార్థులు కూడా మంచి మార్కులతో పాస్ అవుతారన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా టాప్ 15 లో ఉండాలి. జోగులాంబ గద్వాల జిల్లా పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 2024 2025 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో 26వ స్థానంలో, 20232024 విద్యా సంవత్సరంలో 31 వ స్థానంలో ఉందన్నారు. ఈ విద్యా – మిగతా4లో..




జూమ్ మీటింగ్ లో మాట్లాడుతున్న కలెక్టర్



జూమ్ మీటింగ్ లో సమాధానం ఇస్తున్న విద్యార్థి

# సీసీ పుటేజితో దొంగల గుర్తింపు

### - దొంగిలించిన నగదు, నగలు స్వాధీనం

### - మీడియా సమావేశంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు వెల్లడి

**భూత్పూర్, మార్చి 5, ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరస్థులు, దొంగల్ని పసిగట్టడం, పట్టుకోవడంతో పోలీసులకు కొంత దోహదపడుతున్నాయని మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ఈ నెల మూడో తేదీ తెల్లవారుజాము మూడున్నర గంటలకు భూత్పూర్‌కు చెందిన కూరాగాయాల చిరువ్యాపారి పిచ్చకుంట్ల రాములమ్మ మహబూబ్‌నగర్‌లోని రైతుబజార్ నుంచి తాజా కూరగాయలు తెచ్చుకునేందుకు భూత్పూర్ బస్టాండ్‌లో వాహనం – మిగతా4లో..



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ,సీఐ

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

### తోటి విద్యార్థులకు విద్యాబోధన



స్వయం పరిపాలన దినోత్సవంలో విద్యార్థులు

**నర్వ, మార్చి 5 ప్రభాతవార్త :** నర్వ మండలంలోని రాయి కోడ్ గ్రామంలో గురువారం ప్రాథమిక ఉన్నత పాఠాలలో విద్యార్థులు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలుగా లక్ష్మీ ్ర ప్రసన్న, నవ్యశ్రీ, కలెక్టరుగా కావేరి, డిఈఓగా శివాని, ఎంపీడీఓగా పవిత్ర, తహసీల్దార్‌గా జ్యోతి, ఎంఈఓగా మమత, జిహెచ్‌ఎంలుగా మేఘన, హర్ష, పిఈటీ లుగా ఎన్ హర్షవర్ధన్, రామ్ చరణ్, సబార్డినేట్ గా ప్రవీణ్ కుమార్‌తో పాటు మరో పది మంది ఉపా ధ్యాయులుగా వ్యవహరించారు. పాఠశాలలో విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల హెచ్‌ఎం రాయల్ హెన్న మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజ నాత్మకత వెలికి తీసేందుకు ఇలాంటివి ఉపకరిస్తాయన్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధా రాణి, నర్మద, వాలంటీర్ యన్. నర్సింలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు మిషన్

## శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సన్మానం



శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలను సన్మానిస్తున్న దృశ్యం

**దామరగిద్ద, మార్చి 4 ప్రభాతవార్త :** ఆపరేషన్ మెర్సీ ఇండియా ఫౌండేషన్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సహకారంతో ఓఎంఐఎఫ్‌సీ సంస్థ ఆధ్వర్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపిల్లకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గత నాలుగు నెలలుగా కొనసాగిన ఈ శిక్షణ కార్యక్రమాన్ని మహిళలు విజయవంతంగా పూర్తి చేశారు. శిక్షణ పూర్తైన సందర్భంగా చివరి రోజు మహిళలకు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ రవీంద్రనాథ్, మాజీ ఎంపిటిసి అశోక్, సాయి రెడ్డి, వార్డ్ మెంబర్ సభ్యురాలు స్వరూప, కవిత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే ఓఎంఐఎఫ్‌సీ సంస్థ జిల్లా అధికారి హాజమ్మ, మండల కోఆర్డినేటర్ ఆశమ్మ , హెల్త్ వర్కర్లు మరియు మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలకు శిక్షణ ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అతిథులు తెలిపారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థులు

**దామరగిద్ద, మార్చి 5 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తరగతుల వారిగా ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ వివిధ సబ్జెక్టులను బోధించి తమ ప్రతిభను ప్రదర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పుట్టి మణికంఠ, విద్యార్థులు బాధ్యతలు స్వీకరించి తమ పాత్రలను సమర్థంగా నిర్వర్తించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమృత్, తిప్పన్న, కనకప్ప, శ్రీనివాసరెడ్డి, బాలరాజ్, శంభులింగం, శ్రీనయ్య, విజయకుమార్, అరుణ, బి. విజయలక్ష్మి ్మ, మంజుల, జి. విజయలక్ష్మి ్మ, రామాదేవి పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

## విద్యార్థులకు చెస్ బోర్డుల పంపిణీ


విద్యార్థులకు చెస్ బోర్డులు అందజేస్తున్న దృశ్యం

**దామరగిద్ద, మార్చి 5 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామంలో గురువారం గ్రామ యువకుల ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు చెస్ బోర్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పాలమూరు ఎన్ఆర్ఐ ఫోరమ్ మరియు సుబిక్ష ఫౌండేషన్ సహకారం అందించాయి. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ, మన గ్రామ పాఠశాల విద్యార్థులు మేధస్సు పరంగా అభివృద్ధి చెందడంతో పాటు శారీరకంగా ఆరోగ్యవంతంగా ఉండాలని అన్నారు. సమాజంలో క్రమశిక్షణతో ఉండి ఉన్నత విద్యను అభ్యసించి తమ తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని సూచించారు. చెస్ వంటి ఆటలు విద్యార్థుల ఆలోచనా శక్తిని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, ఉపసర్పంచ్ శ్రీకాంత్, బాలరాజ్, శ్రీనివాస్, బలవర్ధన్ రెడ్డి, బల్ రెడ్డి, వెంకటప్ప, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వేతనాల పెంపుకై ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మోష

**అమరచింత మార్చి5, ప్రభాతవార్త :** బీడీకార్మికుల వేతనాల పెంపుకై ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష పిలుపునిచ్చారు. గురువారం అమరచింత మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీడీ యజమాన్యాలతో రెండు సంవత్సరాలకు ఒకసారి చేసుకునే వేతన ఒప్పందం ఈ నెలతో ముగిస్తుందని ఆయన అన్నారు. బీడీ కార్మికుల కూలి రేట్ల పెంచేందుకు కొత్త ఒప్పందం కోసం యజమానులతో జరిగే పోరాటంలో ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉన్న బీడీ కార్మికులు అందరూ ఈనెల 14న బీడీ కార్మికుల వేతన పెంపుకై బీడీ ఫ్యాక్టరీ యజమానులకు డిమాండ్ నోటీస్ అందజేస్తున్నామని ఆయన తెలిపారు. బీడీ కార్మికుల హక్కుల సాధనకై జరిగే పోరాటంలో బీడీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన బీడీ కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో బీడీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్, తెలంగాణ బీడీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి భాస్కర్, సౌలు, ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

### కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్

## వర్ధంతి సభను విజయవంతం చేయండి

**అమరచింత మార్చి 5, ప్రభాతవార్త :** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, రాయల సుభాష్ చంద్రబోస్ 10 వ వర్ధంతి సభ ఈనెల 10వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నామని ఈ వర్ధంతి సభకు ప్రజలు భారీగా హాజరుకావాలని సిపిఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి, కే రాజన్న, టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు రాజు కోరారు. గురువారం అమరచింత మండల కేంద్రంలో మార్క్స్ భవనంలో కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై నిరంతరం 50 ఏళ్లుగా పేదలకు అంకితం చేశారని అలాగే 26 ఏళ్ల పార్టీ కార్యదర్శిగా పనిచేశారని వారు గుర్తు చేశారు. రాయల సుభాష్ చంద్రబోస్ ఆశయాలను కొనసాగించాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మసలమని, కురుమన్న, భక్తరాజు, రామచంద్ర జి, ఆనంద్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే


బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ


మామిళ్ళపల్లి ఆలయంలో అన్నదాన కార్యక్రమం

**ఉప్పునుంతల, మార్చి 5 ప్రభాతవార్త:** మండలంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం అంతర్రాష్ట్ర వృషభ రాజుల ప్రారంభించారు. అనంతరం పోటీలు పూర్తి అయ్యేంత వరకు ఆలయ ప్రాంగణంలో పోటీలను తిలకించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, కార్యనిర్వాణాధికారి నరసింహులు, పాలకమండలి సభ్యులు చలమల గణేష్ గౌడ్, ఎలుక స్వరూప సుదర్శన్ రెడ్డి, కన్నోజు ప్రదీప్ ప్రసాద్, బుధగం శ్రీనివాస్ గౌడ్, చెవ్వ కృష్ణయ్య, వేణుగోపాలరావు (సీనియర్ న్యాయవాది), మండల స్థాయి నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ముగిసిన బ్రహ్మోత్సవాలు..**

మామిళ్ళపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గత ఆరు రోజుల నుంచి జరిగిన బ్రహ్మోత్సవాలు గురువారం ముగిశాయి. రోజువారి కార్యక్రమాలు చేపడుతూ కళ్యాణోత్సవం, రథోత్సవం, దోపోత్సవము తదితర కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమాలు తిలకించేందుకు, బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడానికి ఆలయ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, పాలకమండలి సభ్యులు పూర్తి సహాయ సహకారాలు అందించారనీ ముఖ్య కార్యనిర్వాహణాధికారి నరసింహులు తెలిపారు. అదేవిధంగా బ్రహ్మోత్సవాలు జరిగిన కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, ముగింపు రోజైనా గురువారం బి ఎం ఆర్ ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రొఫైటర్ , మాజీ జెడ్పిటిసి అనంత ప్రతాపరెడ్డి, ఉప్పరపల్లి మాజీ సర్పంచ్ అనంత ఇంద్రసేనారెడ్డి వారి సహకారంతో అన్నదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఈఓ పేర్కొన్నారు. సోమవారం జరిగిన స్వామివారి కల్యాణోత్సవం తిలకించేందుకు మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి సహకారంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, బ్రహ్మోత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఇఓ నరసింహులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

**పోలీస్ బందోబస్తు...**

శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలకు ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.

## ఆత్మకూర్ అభివృద్ధికి పాటుపడండి


మల్లాపురం ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆత్మకూరు పాలకవర్గాన్ని సన్మానించిన దృశ్యం

**ఆత్మకూర్ మార్చి 5, ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూర్ పట్టణ నూతన పాలకవర్గం ఆత్మకూర్ పట్టణ అభివృద్ధి కోసం పాటు పడాలని మల్లాపురం ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ ప్రధాన పూజారి శర్మ అయ్యగారు సూచించారు.. గురువారం రోజు ఆత్మకూరు పట్టణ సమీపంలో గల మల్లాపురం ఆంజనేయ స్వామి దేవాలయంలో ఇటీవల ఆత్మకూర్ మున్సిపల్ కౌన్సిలర్లు మరియు చైర్మన్ వైస్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన సభ్యులకు మల్లాపురం ఆంజనేయస్వామి దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సన్మాన నిర్వహించారు. ఈ సందర్భంగా శర్మ అయ్యే మాట్లాడుతూ నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా ఆత్మకూరు పట్టణం మూడు ముక్కలుగా ఏర్పాటు కావడమే కాకుండా పూర్వవైభవం కోల్పోయి ఆత్మకూర్ కు తీరని అన్యాయం జరిగిందని ప్రస్తుత రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి అండదండలతో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం సభ్యులు ఆత్మకూర్ పట్టణ అభివృద్ధి కోసం నిరంతరం తమ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మున్సిపల్ చైర్మన్ నాగమణి వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాసులు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు దండు శ్రీనివాసులు, భరత్, జిందే జ్యోతి, వధిదా బేగం, కోట్ల తిరుపతయ్య, తదితరులతో పాటుగా పలువురు పాల్గొన్నారు.

## రక్తం దొరకక ఏ ఒక్కరూ చనిపోకూడదు

### సోను సూద్ రక్తదాన ఫౌండేషన్ స్థాపన.. కౌకుంట్ల యువకుడిని సన్మానించిన సోనుసూద్


సోనుసూద్‌తో ఫౌండేషన్ సభ్యులు

**దేవరకద్ర, మార్చి 5 ప్రభాతవార్త:** అత్యవసర సమయంలో రక్తం అంద క ఎవరు ప్రాణాలు కోల్పోకూడదు అనే లక్ష ్యంతో రక్తదాన ఫౌండేష న్‌ను స్థాపించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఒక్కరూ రక్తదానం చేయ డం ద్వారా ముగ్గురు ప్రాణాలు నిలబడతాయని అందరికీ అవగాహన కల్పిస్తూ, ఎంతో మంది యువతీ యువకుల ద్వారా సరైన సమయం లో రక్తదానం చేపించి, ఎంతో మంది ప్రాణాలు కాపాడడం జరిగింద న్నారు. కరోనా లాక్డౌన్ సమయంలో కరోనా అనే మహమ్మారి సోకి ఎంతోమంది చనిపోయారు. ఆ సమయంలో సొంత కుటుంబ సభ్య లు కూడా ముందుకు రాలేకపోయారు. అటువంటి పరిస్థితుల్లో సోను సూద్ ఫౌండేషన్ ముందుకు వచ్చి చనిపోయిన వారికి వారి కుల సంప్రదాయాల ప్రకారం సొంత ఖర్చులతో అంత్యక్రియలు చేయడం జరిగింది. అదేవిధంగా గత ఆరు సంవత్సరాల నుంచి ఆ మహానుభావుని కలవాలన్న ఎన్నో రోజుల కలను నిజం చేసినటువంటి టిపిసిసి జనరల్ సెక్రటరీ ఏపీ మిథున్ రెడ్డికి మేము ఎప్పటికీ రుణపడి ఉంటామని సోనుసూద్ ఫౌండేషన్ సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా సోనుసూద్ మాట్లాడుతూ ఇకనుంచి మీకు అన్నివేళలా నేను సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. తదనంతరం కౌకుంట్ల మండలానికి చెందిన కిషోర్ గౌడ్‌ను సోనూసూద్ ఘనంగా శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సోనూసూద్ ఫౌండేషన్ ఫౌండర్ సోనుసూద్ శివ, వాయిస్ ప్రెసిడెంట్ మనోహర్ సమాజ సేవక్ జనరల్ సెక్రెటరీ, గుముడాల కిషోర్ గౌడ్, జాయింట్ సెక్రటరీ ,అబ్దుల్ ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు



ముళ్లచెట్లు, మట్టిని తీసివేయిస్తున్న సర్పంచ్

**మక్తల్ టౌన్, మార్చి 5 ప్రభాతవార్త :** తనను నమ్మి గెలిపించిన ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటున్న మద్వార్ గ్రామ సర్పంచ్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మద్వార్ గ్రామంలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ఏప్పటికి అప్పుడే సమస్యలు పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో గ్రామంలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించారు. సైడ్ డ్రైనేజీలో ఉన్న మురుగు మట్టిని తీసి వేయించడం రోడ్డుకు ఇరువైపులా ముండ్ల చెట్లను తొలగించి ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించడం, వేసవి రాకముందే మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టడం ప్రజలకు ఉపాధి హామీ పనులు కల్పించడం లాంటి పనులకు శ్రీకారం చుట్టారు. గురువారం నారాయణపేట మెయిన్ రోడ్డు, మాద్వార్ (స్టేజ్) నుంచి గ్రామంలోకి వెళ్లే బీటు రోడ్డు ఇరువైపులా రోడ్లకు ఇరువైపులా మొలిచిన ముండ్ల చెట్ల వలన ప్రజలు నరకయాతన పడుతుండటంతో చూసి నేడు చెట్లను జెసిబి తో ముండ్ల చెట్లను తొలగించారు. దీంతో గ్రామవాసులు రోడ్డుకు ఇరువైపుల చెట్లను తొలగించడం వల్ల రవాణా సౌకర్యం గాని విద్యార్థుల కోసం వచ్చే బస్సులు గాని ఇబ్బంది లేకుండా వుంది అన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ ఉప సర్పంచ్ కె. శివాని, శ్రీనివాస్, వార్డ్ మెంబర్ నరసింహ, ఎర్ర తాజప్ప, పూజ బాలప్ప, వడ్ల రాముల, గుడిసె రాజు, దుబాయ్ హనుమంతు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో శాంతిభద్రతలకు భంగం కలగకుండా చూడాలి


మాట్లాడుతున్న కృష్ణ ఎస్సై ఎస్ఎం నవీద్

**కృష్ణ, మార్చి 5 ప్రభాతవార్త :** ఎస్పీ డా. వినీత్ జిల్లా ఆదేశాల మేరకు కృష్ణ ఎస్ఐ ఎస్.ఎం. నవీద్ పోలీస్ స్టేషన్‌లో మండల పరిధిలో గల గ్రామ సర్పంచులు, గ్రామ పెద్దలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి గ్రామాల్లో శాంతి భద్రత పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో కృష్ణ ఎస్సై ఎస్ఎం నవీద్ మాట్లాడుతూ గ్రామాల్లో శాంతి భద్రత పరిరక్షణలో సర్పంచులు, గ్రామ పెద్దలు పోలీస్ శాఖకు పూర్తిగా సహకరించాలని, గ్రామాల్లో గల సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకెళ్లి శాంతి భద్రతలకు భంగం కలగకుండా చూడాలన్నారు. గ్రామాల్లో ఇటీవల దేవాలయాల్లో జరుగుతున్న దొంగతనాల నేపథ్యంలో గ్రామాల్లోని దేవాలయాల వద్ద ప్రత్యేకంగా అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు తిరుగుతున్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. అలాగే గ్రామాల్లో కొత్తగా వచ్చే వ్యక్తుల వివరాలను సేకరించి పోలీసులకు తెలియజేయాలని, రాత్రి సమయంలో గ్రామాల్లో గస్తీ ఏర్పాటుకు గ్రామ పెద్దలు ముందుకు రావాలని సూచించారు. గ్రామాల్లో చిన్న చిన్న వివాదాలను ముందుగానే పసిగట్టి పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామ ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరిస్తూ గ్రామాల్లో శాంతి భద్రతలను కాపాడాలని, గ్రామాల భద్రత కొరకు సీసీ కెమెరాలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై నవీద్ కోరారు. ఈ సమావేశంలో సర్పంచులు, గ్రామ పెద్దలు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## రాష్ట్రస్థాయి మహిళల సైక్లింగ్‌లో రాణించిన ఎంజెపి విద్యార్థినులు


విద్యార్థులకు మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేసిన దృశ్యం

**మక్తల్ టౌన్, మార్చి 5 ప్రభాతవార్త :** అస్మిత ఖేలో ఇండియా రాష్ట్రస్థాయి మహిళల సైక్లింగ్ పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా 272 మంది సైకిల్ రైడర్స్ పాల్గొన్నారు. నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో జిల్లా నుండి 60 మంది బాలికలు పాల్గొనగా, అందులో ఎంజెపి గురుకుల బాలికల పాఠశాల నర్వ సైక్లింగ్ రైడర్స్ 13 మంది పాల్గొని, మంచి ప్రతిభ చాటి 18 సంవత్సరాలలోపు పది కిలోమీటర్ల సైకిల్ పోటీలలో నేతావత్ సంజన 4 వ స్థానం, ఐదు కిలోమీటర్ల పోటీలలో తేజశ్రీ 5వ స్థానం, శివాని 6వ స్థానం, హారిక 7వ స్థానం, అలాగే వరుసగా గౌతమి, కావేరి, నందిని, ప్రణవి, స్వాతి, చైతన్యశ్రీ, శ్రీ వర్షిని ,కీర్తన, ప్రతిభ కనబరిచి మెడల్, ప్రశంసా పత్రాలు పొందినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రేవతి, వైస్ ప్రిన్సిపల్ అపరంజి, పిడి అవంతి తెలిపారు. రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలలో నైపుణ్యతను ప్రదర్శించిన సైకిల్ రైడర్స్‌ను అందుకు కృషి చేసిన పిడి అవంతిని ఈ నెల 5న పాఠశాలలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేసి, ఘనంగా సన్మానించి అభినందించారు.

## ముగిసిన శిక్షణ శిబిరం


శిక్షణ శిబిరంలో పాల్గొన్న సర్పంచులు

**ఉప్పునుంతల, మార్చి 5 ప్రభాతవార్త :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులకు ఇటీవల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ శిబిరం గురువారం విజయవంతంగా ముగిసింది. ఐదు రోజులపాటు గ్రామపంచాయతీ విధి, నిర్వహణ, విధుల పట్ల అవగాహన కల్పించారు. పంచాయతీరాజ్ వ్యవస్థ, పల్లె ప్రాంతాల అభివృద్ధిపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ శిబిరంలో మండల పంచాయత్ అధికారి వెంకటేష్ ,సర్పంచులు సత్తు భూపాల్ రావు ,చింత గాళ్ళ శ్రీనివాసులు, జిల్లెల జగత్ రెడ్డి, బొజ్జ గీత అమరేందర్ రెడ్డి, మేడసాని శ్రీలత విజేందర్ రెడ్డి, శ్రీదేవి నరసింహులు, చీమర్ల లలితమ్మ, నారాయణ, చింతోజు వెంకటేష్, బరిగెల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

### వత్తుగుండ్ల గ్రామ పంచాయతీ

## భవన నిర్మాణ పనులకు శ్రీకారం


గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

**దామరగిద్ద, మార్చి 5 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల పరిధిలోని వత్తుగుండ్ల గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు గురువారం గ్రామ సర్పంచ్ మ్యాకలి వెంకటమ్మ హన్మంతు ముదిరాజ్ శుభారంభం చేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనులను ప్రారంభిస్తూ గ్రామ అభివృద్ధికి పంచాయతీ భవనం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామ ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా అందించేందుకు మరియు పంచాయతీ కార్యాలయ కార్యకలాపాలు సక్రమంగా నిర్వహించేందుకు కొత్త భవనం నిర్మాణం చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీమా పథకం చెక్కు పంపిణీ


జీవన్ జ్యోతి బీమా పథకం చెక్కు పంపిణీ చేస్తున్న దృశ్యం

**దామరగిద్ద, మార్చి 5 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల పరిధిలోని పిడెంపల్లి గ్రామంలో గురువారం ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా పథకం కింద రూ.2 లక్షల చెక్కును లబ్ధిదారురాలు ఎడ్ల వెంకటమ్మకు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎస్బీఐ బ్యాంక్ మేనేజర్ గారు చేతుల మీదుగా చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం వివోఏ మంజుల మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న బీమా పథకాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రత కోసం కెమెరాలు పెట్టుకోండి


సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తున్న ఎస్సై

**మాగనూర్, మార్చి 5 ప్రభాతవార్త:** గ్రామాల భద్రత కోసం ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకోవాలని మాగనూర్ ఎస్సై అశోక్ బాబు కోరారు. గురువారం పిఎస్ లో మండలంలోని ప్రజా ప్రతినిధులు, యువకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో భద్రతపై అవగాహన కల్పించారు. ఒక సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని అన్నారు. శాంతి భద్రత పరిరక్షణలో ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకమని అన్నారు. మండలంలోని ప్రజలు పోలీస్ శాఖకు సహకరిస్తూ గ్రామాల శాంతిభద్రను కాపాడాలని ఎస్సై కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజా ప్రతినిధులు, ప్రజలు, యువకులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

**అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ**



మామిళ్ళపల్లిలో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

**ఉప్పునుంతల, మార్చి 5 ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని మామిళ్ళపల్లి గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకున్న భవనాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదలకు ఇళ్ళు నిర్మించాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పథకాన్ని అమలు చేయడం జరిగుతుందని ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మాజీ జడ్పీటీసీ అనంత ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గోపి రెడ్డి రఘు పతి రెడ్డి, సర్పంచ్ మొకురాల మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాల ప్రవేశాలలో విద్యార్థులకు ఉచిత శిక్షణ




మాట్లాడుతున్న కోచ్‌లు

**మక్తల్ టౌన్, మార్చి 5 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం లోని హకీంపేట్, కరీంనగర్ ,ఆదిలాబాద్, హనుమకొండ క్రీడా పాఠశాలల్లో ప్రవేశాల కొరకు ప్రస్తుతం 3వ తరగతి చదువుతున్నటు వంటి ( ప్రభుత్వ, ప్రైవేటు) పాఠశాలల అమ్మాయిలు, అబ్బాయిలు, 01/09/20 17 నుండి. 31/08/2018 మధ్య జన్మించి ఉండి,వారు మాత్రమే క్రీడ పాఠశాలకు అర్హులని తెలియజేశారు. ఆన్లైన్ ద్వారా అప్లికేషన్ పెట్టుకుని క్రీడా పాఠశాలకు సంబంధించిన తొమ్మిది క్రీడ అంశాలలో మెరుగైన శిక్షణను ఇచ్చి శారీరక శిక్షణను ఇవ్వబడుతుందని ,ప్ర స్తుతం మూడవ తరగతి చదువు తున్నటువంటి విద్యార్థులకు ఉచిత శిక్షణ ను మక్తల్ మినీ స్టేడియం నందు ఉదయం 6 గంటల నుండి మరియు సాయంత్రం 5 గంటల నుండి ఇవ్వడం జరుగుతుంది ఆసక్తి గల విద్యార్థులకు ఫిసికల్ ఈవెంట్స్ 1)30 మీటర్స్ ఫ్లయింగ్ స్టార్ట్ 2)స్టాండింగ్ బ్రాడ్ జంప్ 3)800 మీటర్ రన్ 4)6 10 మీటర్ షటిల్ రన్ 5)మెడిసిన్ బాల్ త్రో 6) వర్టికల్ జంప్ 7)ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ 8) ఎత్తు 9)బరువు తొమ్మిది క్రీడ అంశాల లోపల మెరుగైన తరిఫీదు ఇచ్చి మండల స్థాయి, జిల్లా స్థాయిలో పిల్లలు సెలెక్ట్ అయ్యే విధంగా ఉచితంగా శిక్షణ ఇచ్చి రాష్ట్రస్థాయిలో రాణించడానికి కూడా మెరుగైన తర్ఫీదు ఇస్తామని స్పోర్ట్స్ స్కూల్ ఆర్గనైజర్ అమ్రేష్. ఫిజికల్ ఫిట్నెస్ కోచ్ దామోదర్,అథ్లెటిక్స్ కోచ్ భరత్, వాలీబాల్ కోచ్ రాఘవేంద్ర తెలియజేశారు.

## బండ లాగుడు పోటీలను తిలకిస్తున్న ఎమ్మెల్యే



మామిళ్ల పల్లిలో జరుగుతున్న బండ లాగుడు పోటీలు తిలకిస్తున్న ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

**ఉప్పునుంతల, మార్చి 5 ప్రభాతవార్త :** మండలంలోని మామిళ్ళపల్లి గ్రామంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం జరిగిన అంతరాష్ట్ర వృషభ రాజుల బండ లాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను టి పిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తిలకించారు. ఈ వృషభ రాజుల పోటీలో 12 జతలు పాల్గొన్నాయి. ఈ పోటిలను అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తిలకించారు. ఆయనతో పాటు ఆలయ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, సిఎం ప్రవాసి ప్రజావాణి రాష్ట్ర కోఆర్డినేటర్ బొజ్జ అమరేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, మాజీ జడ్పీటీసీ అనంత ప్రతాప్ రెడ్డి,అనంత ఇంద్రసేనారెడ్డి, మాజీ ఎంపిటిసి గోపి రెడ్డి రఘు పతి రెడ్డి, సర్పంచులు చింత గాళ్ళ శ్రీనివాసులు,మొకురాల మోహన్ గౌడ్, మాజీ ఎంపీపీ వైస్ ఎంపీపీ కాల్వ గోవర్ధన్ రెడ్డి, దాసర్లపల్లి నరసింహారెడ్డి, ఆలయ కమిటీ పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంతో పేదింటి కల సాకారం



ఇందిరమ్మ ఇంటిని ప్రారంభిస్తున్న దృశ్యం

**నారాయణ పేట, మార్చి 5 ప్రభాతవార్త :** నారాయణపేట మండలం తిరుమలపురం గ్రామంలో కార్యక్రమం నిర్వహించిన కార్యక్రమంలో ఇందిరమ్మ రాజ్యంతో పేదింటి కల సాకారం అవుతుందని నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ఆదేశాల గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఇందిరమ్మ రాజ్యం ద్వారా పేద కుటుంబాలకు సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఏ. రాజు, వార్డ్ మెంబర్ బొర్ర వెంకటయ్య, ఈ వెంకటయ్య, గ్రామ యువ నాయకులు బొర్ర వెంకటయ్య, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు బొర్ర రాములు పాల్గొన్నారు. అలాగే బొర్ర వాడేప్ప, దస్తప్ప, ఊరడి శీను, కోటకొండ మండల నాయకులు ఎడ్ల రాజు, ప్రభంజనరావు తదితరులు హాజరయ్యారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇటిక్యాల రైల్వే స్టేషన్ దగ్గర తుంగభద్ర రైలును ఆపాలి



ఎంపీ డికె అరుణమ్మకు వినతి పత్రం అందజేస్తున్న జిల్లా బీజేపీ నాయకులు

**గద్వాల మార్చి 05,ప్రభాతవార్త :** ఇటిక్యాల మండలం ఇటిక్యాల రైల్వే స్టేషన్‌లో తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ రైలు నిలుపుదల గురించి ఉమ్మడి ఇటిక్యాల గ్రామప్రజలు అందరి తరుపున మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణమ్మకు వినతిపత్రం అందజేశారు. దినికి ఆమె స్పందిస్తూ ఈ వినతి పై రైల్వే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి రైలు నిలువు దలకు కృషిచేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు రామచంద్ర రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కేకే రెడ్డి, బీజేపీ ఉమ్మడి మాడలాల అధ్యక్షులు జగదీశ్ రెడ్డి, అబ్దుల్లా కిషోర్, తిమ్మా రెడ్డి , నాగేంద్ర, భీషన మహేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో శేర్పల్లి భజన బృందం




**భూత్పూర్,మార్చి 5,ప్రభాతవార్త :** పంచభూత లింగాల్లో పవిత్ర వాయులింగ శైవక్షేత్రం శ్రీకాళహస్తిలో భూత్పూర్ మండలం శేర్పల్లి(హెచ్)కి చెందిన శ్రీరామాంజనేయ భజన బృందం సభ్యులు అఖండ ఆరాధనోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖండ శివనామ సంకీర్తన భజనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భజన బృందం సభ్యులు చంద్రమౌళి,బోల అంజనేయులు,ఎలపటి కృష్ణయ్య,బోల తిరుపతయ్య,ఎల్పటి తిరుపతయ్య,ఎల్పటి గోపాల్,ఎల్పటి నర్సింహులు,వడ్ల సత్యమయ్యాచారి,మల్లేష్,బోల యాదయ్య,ఎల్పటి రాములు,బోల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు



క్రీడ ప్రవేశాల పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్

**గద్వాల మార్చి05, ప్రభాత వార్త :** తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.గురువారం ఐడిఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలల ప్రవేశాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలు హక్కీపేట్, కరీంనగర్, ఆదిలాబాద్, హనుమకొండలో నాలుగో తరగతి ప్రవేశాల కోసం విద్యార్థినీ విద్యార్థుల ఎంపిక ప్రక్రియను మూడు దశల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.విద్యార్థులు తమ మొబైల్ ఫోన్ లేదా కంప్యూటర్ ద్వారా 26.02.2026 నుండి 04.03.2026 వరకు వెబ్‌సైట్‌లో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు.ఎంపిక ప్రక్రియ మూడు దశల్లో జరుగుతుందని వివరించారు. నాలుగో తరగతి ప్రవేశాలకు 01.09.2017 నుండి 31.08.2018 మధ్య జన్మించిన,8 నుండి 9 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. విద్యార్థులు జనన ధృవీకరణ పత్రం,ఆధార్ కార్డు,కుల ధృవీకరణ పత్రం,స్కూల్ ప్రోగ్రెస్ కార్డు/బోనాఫైడ్,పాస్పోర్ట్ సైజు ఫోటోలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.మండల స్థాయి ఎంపికలు 13.03.2026 నుండి 17.03.2026 వరకు, మండల విద్యాధికారి ఆధ్వర్యంలో నిర్వహించబడతాయని తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు మాత్రమే జిల్లా స్థాయి ఎంపికలకు అర్హులు అవుతారని తెలిపారు.జిల్లా స్థాయి ఎంపికలు 28.03.2026 నుండి 01.04. 2026 వరకు ఉంటాయని తెలిపారు.రాష్ట్ర స్థాయి ఎంపికలు 27.04.2026 నుండి 01 .05.2026 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఎంపికల సమయంలో ఎత్తు, బరువు కొలతలతో పాటు 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్,800 మీటర్ల రన్,6 10 మీటర్ల షటిల్ రన్,మెడిసిన్ బాల్ త్రో,వర్టికల్ జంప్,ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ వంటి క్రీడా పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపిక ప్రక్రియ పూర్తైన అనంతరం 2026 మే 13 మరియు 14 తేదీలలో కౌన్సెలింగ్ నిర్వహించబడుతుందని తెలిపారు.కౌన్సెలింగ్‌లో ఎంపికైన విద్యార్థులు 12 జూన్ 2026 రోజు సంబంధిత క్రీడా పాఠశాలలకు రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసరావు,జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణత అభియాన్‌లో వంద శాతం లక్ష్యాలను సాధించాలి



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్

**గద్వాల మార్చి 05, ప్రభాత వార్త :** సంపూర్ణత అభియాన్‌లో నిర్దేశించిన లక్ష్యాలను 100 శాతం సాధించేలా సంబంధిత శాఖల అధికారులు బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. గురువారం గట్టు మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయం సమావేశ మందిరంలో సంపూర్ణత అభియాన్ కార్యక్రమంపై జిల్లా, మండల స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమం జనవరి 28న ప్రారంభమై ఏప్రిల్ 14 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్దేశించిన అన్ని అంశాల్లో ఏప్రిల్ 14లోపు లక్ష్యాలను 100 శాతం సాధించేలా సంబంధిత శాఖల అధికారులు సమర్థవంతంగా పని చేయాలని ఆదేశించారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో అవసరమైన టాయిలెట్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి పది రోజుల్లో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అలాగే మండలంలో పశువులకు 100 శాతం ఎఫ్ఎమ్‌డీ టీకాలు వేయాలని పశుసంవర్ధక శాఖ అధికారులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో సప్లిమెంటరీ పోషకాహార పంపిణీ కూడా శాతం వందకు చేరేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు అంగన్వాడీ సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా స్థాయి అధికారులు కూడా తరచూ ఫీల్డ్ సందర్శనలు చేసి అమలు పురోగతిని పరిశీలించాలని అన్నారు.ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ విజయవంతం కావడానికి మండలంలోని ప్రతి శాఖ అధికారి సమన్వయంతో పనిచేయాలన్నారు.అంతకు ముందు పీపీటీ ద్వారా నీతి ఆయోగ్ కోఆర్డినేటర్ గట్టు ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో నీతి అయోగ్ అధికారి యోగేంద్ర చతుర్వేది, డీడబ్ల్యుఓ సునంద, గట్టు మండల తహసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో చెన్నయ్య,ఎంఈఓ వెంకటేశ్వర్లు, పశు సంవర్ధక శాఖ అధికారి శివనంద, నీతి అయోగ్ కో ఆర్డినేటర్ అఫ్జల్ ,వివిధ శాఖల మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేటలో జిల్లా స్థాయి యువస్థాయి విద్య పోస్టర్ మేళా పోటీలు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**నారాయణ పేట, మార్చి 5 ప్రభాతవార్త :** నారాయణపేటలో యువస్థాయి విద్య కౌమార దశ విద్య - హెచ్ఐవీ / ఎయిడ్స్ అవగాహన అవగాహన జీవన నైపుణ్యాలపై జిల్లా స్థాయి పోస్టర్ మేళా పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి. జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. గోవిందరాజు తెలిపారు. ఎస్‌సీఈఆర్టీ తెలంగాణ రాష్ట్ర జనాభా విద్య విభాగం ఎన్ఎసిఓ ఆధ్వర్యంలో సౌజన్యంతో నారాయణపేట పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ పోటీలు జరిగాయి. జిల్లాలోని 84 పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొని హెచ్ఐవి ఎయిడ్స్ అవగాహన, నివారణ చర్యలు యువత ఆరోగ్య పరిరక్షణపై సృజనాత్మక పోస్టర్లు రూపొందించారు పోటీల అనంతరం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో డా. లక్ష్మీ మ్రీకాంత్ ప్రోగ్రామ్ ఆఫీసర్, శ్రీధర్ పాల్గొని హెచ్ఐవి సంక్రమణ విధానం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అపోహలను తొలగించే అంశాలపై వివరించారు. విద్యార్థుల విభాగంలో అర్జున్ 8వ తరగతి, బహర్‌పేట్ కోస్గి ప్రథమ బహుమతి, అఖిల 8వ తరగతి, కేజీబీవీ మద్దూర్) ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. ఉపాధ్యాయుల విభాగంలో శ్రీను సర్జఖాన్‌పేట ప్రథమ బహుమతి, రామచంద్ర రెడ్డి గర్ల్స్ ఊట్కూర్ ద్వితీయ బహుమతి సాధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి భానుప్రకాష్, జిసిడిఓ సంగీత, జిల్లా రిసోర్స్ పర్సన్స్ వెంకటేష్ గణప, సంతోష్, అక్కల్ లక్ష్మణ్, పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. యువతలో ఆరోగ్య అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు తెలిపారు.

## యూరియా కోసం రైతుల పడిగాపులు



స్రవంతి ఫర్టిలైజర్ షాప్ లో గుంపుగా ఉన్న రైతులు

**ఖిల్లా గణపురం మార్చి 5, ప్రభాతవార్త:** ఒక బస్తా యూరియా కోసం రైతులు గంటల తరబడి నిలబడాల్సి వస్తుంది. ప్రభుత్వం కొత్త పద్ధతిలో యూరియా బస్తాలు రైతులు యాప్ డౌన్లోడ్ చేసుకుని సెల్ ఫోన్ లో నమోదు చేసుకోవడం ప్రారంభించడంతో రైతులకు తిప్పలు తప్పడం లేదు. జిల్లా వ్యవసాయ అధికారులు యూరియా మండలానికి కేటాయించడంతో ఒకరోజు ముందుగానే ఆన్లైన్లో యాప్ ద్వారా యూరియా బస్తాలు రైతులునమోదు చేసుకుంటారు. మరుసటి రోజు వారికి కేటాయించిన ఫర్టిలైజర్ షాప్ కు వెళ్లి తమ ఆధార్ కార్డు తో పాటు ఆన్లైన్లో నమోదు చేసుకున్న ఐడి ని తీసుకుని ఎరువుల దుకాణానికి వెళ్లాలి షాపు వారు రైతుతో బొటనవేలు స్కాన్ చేస్తారు రైతు ఫోన్ కు ఓటిపి వస్తుంది దాన్ని షాపు యజమానుకు చూపిస్తే డబ్బులు తీసుకొని యూరియా బస్తాను ఇస్తారు. కానీ ఇక్కడే కొంతమందికి ఆన్లైన్లో నమోదు చేయడం రాకపోవడం ఒక్కో రైతు తమ ఐడి తో పాటు కౌలుకు ఇతర రైతుల పొలాలు సాగు చేయుట వల్ల వారికి కూడా యూరియా బస్తాలు బుక్ చేసుకోవడంతో కౌలుకు తీసుకున్న రైతులు స్థానికంగా లేకపోవడంతో వారికి కవులు రైతుల మొబైల్ ఫోన్లలో వచ్చే ఓటీపీ కోసం వేచి చూస్తుండడంతో షాపు యజమానులు మిగతా రైతులు ఇబ్బందులకు గురవుతున్నారుఉదయం నుండి సాయంత్రం వరకు క్యూ లైన్ లో త్రాగునీరు లేక తినడానికి తిండి లేక గంటల కొద్ది మంది ఎండలో నిలబడాల్సి వస్తుంది. ఈ వ్యవహారం అంతా షాపు యజమానులకు ఇటు రైతులకు ఇబ్బందులు కలిగిస్తుంది జిల్లా అధికారులు పట్టించుకుని ఆన్లైన్లో యూరియానమోదు చేసుకున్న రైతులకు వాళ్ళ ఆధార్ కార్డు లేదా పాస్బుక్ జిరాక్స్ తీసుకొని ఇచ్చే వెసులుబాటు కల్పించాలని రైతులు కోరుతున్నారు.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్ మాస ఇఫ్తార్ విందులు

**-కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్‌కుమార్**



ఉపవాస దీక్షను విరమింపజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, మార్చి 05 ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు మతసామరస్యంతో పాటు ముస్లీం, హిందు సోదరుల ఐక్యతను చాటుతాయని కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్‌లు పేర్కొన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల సమీపంలో రియల్ ఎస్టేట్ యజమాని ఫరూక్ అహ్మద్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్‌లు ముఖ్యఅతిథులుగా హాజరై ముస్లీం సోదరులకు ఉపవాస దీక్షను విరమింపజేశారు. అనంతరం కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ముస్లీం సోదరులు పవిత్ర రంజాన్ మాసాన్ని సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు. నెల రోజుల పాటు కఠిన నియమాలతో అల్లాను ప్రతినిత్యం ప్రార్థించే ముస్లీం సోదరుల భక్తి విశేషమని పేర్కొన్నారు. అల్లా దయతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అనంతరం మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్‌లతో వివిధ వార్డుల కౌన్సిలర్లను ఫరూక్ అహ్మద్ శాలువా పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మనీలా సంజీవ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు షేక్ ఏజాస్, మక్బూల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మసూద్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఖలీల్, మాజీ కౌన్సిలర్లు గోరటి శ్రీనివాసులు, బాలునాయక్, నాయకులు చంద్రకాంత్ రెడ్డి, ఇంతియాజ్ ఖాన్, జహీర్,ముక్తాధర్, అఖిల్, మాజీద్,గౌస్,పడకంటి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## స్కూటీ అందించాలని ఎమ్మెల్యే సతీమణిని కోరిన దివ్యాంగుడు



ఎమ్మెల్యే సతీమణిని కలిసిన దివ్యాంగుడు

**దేవరకద్ర,మార్చి 5 ప్రభాతవార్త:** బ్యాటరీ స్కూటీ మంజూరు చేయమని కౌకుంట్ల మండలానికి చెందిన కుంటి రాములు ఎమ్మెల్యే సతీమణిని కోరారు. నడవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నందున తమ ప్రయాణ సౌకర్యం కోసం ప్రభుత్వం ద్వారా బ్యాటరీ స్కూటీ అందించాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సతీమణి కవిత మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సమస్యను పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల సర్పంచ్ నరేష్ కుమార్,మాజీ సర్పంచ్ స్వప్న కిషన్ రావు, నజీర్, ఆంజనేయులు, ప్రసాద్, ప్రభు, ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

## డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జిని కలిసిన కలెక్టర్



డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జిని కలిసిన కలెక్టర్

**మహబూబ్‌నగర్, మార్చి 6 ప్రభాతవార్త:** ప్రిన్సిపల్ అండ్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి ఎన్. ప్రేమలతను జిల్లా కోర్ట్ సముదాయం లో గురువారం జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా కలిసి మొక్కను అందజేశారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక చేపట్టండి

**ఎంపీడీవో శ్రీనివాసులు**



ఎంపీడీవో శ్రీనివాసులు

**మాగనూర్, మార్చి 5 ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల కార్యచరణ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో చేపట్టాలని మాగనూర్ ఎంపీడివో శ్రీనివాసులు కోరారు. ఈనెల 6 నుండి 15 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలలో సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యదర్శులతో పాటు ప్రజలు కూడా భాగస్వాములు కావాలని కోరారు.

## 9వ వార్డులో రోడ్డు సమస్యలు తీర్చండి

**మున్సిపాలిటీ అధికారులు స్పందించాలి**



ఎత్తు పల్లాలుగా ఉన్న రోడ్డు

**మక్తల్, మార్చి 5 ప్రభాతవార్త:** మక్తల్ మున్సిపాలిటీ 9వ వార్డు నెలకొన్న రోడ్డు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వార్డు సమస్యలు కోరుతున్నారు. గుర్లపల్లి రోడ్, ఎల్లమ్మ గుడికి వెళ్లే రహదారి తీవ్ర ఇబ్బంది కరంగా ఉంటుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ఎత్తు పల్లాలుగా ఉండడంతో పాటు, రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపుల ముందు నేమ్ బోర్డులు ఏర్పాటు చేయడంతో రోడ్డు ఇరుకుగా మారి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నట్లు తెలిపారు. ఎల్లమ్మ కుంట చౌరస్తా వద్ద ఆటోలు ఎక్కువగా రోడ్డుపై నిలబడం ప్రమాదాలకు దారి తీస్తున్నట్టు తెలిపారు. మున్సిపల్ కమిషనర్, చైర్మన్, వార్డు కౌన్సిలర్ ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు. రోడ్డుపై ఆటోలు ఆపకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన బ్యాంక్ శ్రీను

**దేవరకద్ర, మార్చి 5 ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని కౌకుంట్ల మండల కేంద్రంలోని జామియా మసీదులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన బ్యాంక్ ఎరుకలి శ్రీనివాసులు. ఉపవాసం ముగించుకునే సమయంలో ముస్లింలతో కలిసి, ఇఫ్తార్ లో పాల్గొని సోదరాభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అన్ని మతాల ప్రజలు ఐక్యతతో పండుగలను జరుపుకోవాలని వారు అన్నారు. అనంతరం ముస్లిం సోదరులు బ్యాంక్ శ్రీనివాసులుకు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులు షబ్బీర్ అలీ, ఒలియుద్దీన్, అమీర్ జానీ, ఎండి రఫీ, కరీం పాషా, నజీర్, ఎండి ఇంతియాజ్, రియాజ్, రహమాన్ మరియు ముస్లిం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సేవలు అమోఘం

**మొదటి పేజీ తరువాయి భాగం..**

రెడ్‌క్రాస్ సంస్థలో ల్యాబ్ టెక్నీషియన్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.రవి కుమారుడు ఎం.లోకేష్ ప్రతిభతో ముంబాయిలోని ఈఎస్ఐసి మెడికల్ కాలేజీలో వైద్య విద్యకు సీటు సాధించారు. సాధారణ కుటుంబానికి చెందిన ఈ విద్యార్థి ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువు కొనసాగించడంలో సమస్యలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిన వెంటనే, సహాయ హస్తం చాపేందుకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబ్ నగర్ శాఖ ముందుకు వచ్చింది. వైద్య విద్య మధ్యలో ఆగిపోకూడదనే లక్ష్యంతో విద్యార్థికి రూ.50,000 ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆయన తండ్రి ఎం. రవికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి రెడ్ క్రాస్ సంస్థ చేస్తున్న సహాయం ప్రశంసనీయమని అన్నారు. వైద్య విద్య పూర్తిచేసి సమాజానికి సేవ చేయాలని విద్యార్థిని ప్రోత్సహించారు. అలాగే సమాజంలోని దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి అవసరమైన వారికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ లయన్ నటరాజ్, డా. సామ్యేల్, సంస్థ సభ్యులు, స్థానిక నాయకులు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమం సాదాసీదాగా జరిగినప్పటికీ సేవాభావం ప్రతిఫలించిన సంఘటనగా నిలిచింది.

## 9మంది విద్యార్థులు ఎంపిక

**ఆర్ టెక్ సొల్యూషన్స్ నిర్వహించిన ఇంటర్వ్యూలో పియు విద్యార్థుల ప్రతిభ**

**ధృవపత్రాలు అందజేసి అభినందించిన వీసీ శ్రీనివాస్**

**మహబూబ్‌నగర్, మార్చి 5 ప్రభాతవార్త :** ఆర్.టెక్ సొల్యూషన్స్ హైదరాబాద్ వారు ఫిబ్రవరి 18న నిర్వహించిన ఇంటర్వ్యూలో పాలమూరు విశ్వవిద్యాలయం ఎంబీఏ ఆరుగురు విద్యార్థులు,ఎం కామ్ ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ మేరకు ఎంపికైన విద్యార్థులకు పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొ॥ జి.ఎన్. శ్రీనివాస్ ధ్రువపత్రాలను అందజేశారు. ప్రొ॥ జిఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంపికైనటువంటి విద్యార్థిని విద్యార్థులకు మూడు నెలల ప్రొబేషన్ కాలములో 1,80,000 శిక్షణ కాలం పూర్తయిన తర్వాత ఒక సంవత్సరమునకు 6,00,000 అందజేస్తారని తెలిపారు. ఎంపికైనటువంటి విద్యార్థిని విద్యార్థులు కంపెనీలలో సమయపాలన పాటించి క్రమశిక్షణతో పనిచేసి పాలమూరు విశ్వవిద్యాలయం పేరు ప్రతిష్టలను నిలబెట్టేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ॥ పి.రమేష్ బాబు, ప్రిన్సిపాల్ యూనివర్సిటీ పీజీ కాలేజ్ డా. డి మధుసూదన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా. మన్నెమోని కృష్ణయ్య, కామర్స్ బిఒ ఎస్ చైర్మన్ డా. కె. రాజ్ కుమార్,బిజినెస్ మేనేజ్మెంట్ విభాగ అధిపతి డా. జావేద్ మహమ్మద్ ఖాన్, ప్లేస్మెంట్ ఆఫీసర్ పాలమూరు విశ్వవిద్యాలయం డా. ఎస్ఎన్ అర్జున్ కుమార్ తో పాటు ఇంటర్వ్యూ లో సెలెక్ట్ అయిన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీసీ పుటేజితో దొంగల గుర్తింపు

**మొదటి పేజీ తరువాయి భాగం..**

కోసం వేచి ఉండగా తిమ్మాజిపేట మండలం బుద్ధసముద్రం గ్రామానికి చెందిన ఆటో డ్రైవరు మన్యమోని శివుడు అనే యువకుడు తన టీజీ 31టి 1605నెంబర్ గల ఆటో మహబూబ్‌నగర్ వెళ్తుందని చెప్పి ఆటోలో ఎక్కించుకున్నాడు.అతనితో పాటు మరో యువకుడు మహ్మద్ అక్రమ్ అనే మరో యువకుడు ఇద్దరు కలిసి దారిదోపిడీకి పాల్పడ్డారు.భూత్పూర్ బస్టాండ్‌లో ఎక్కించుకున్న మహిళ రాములమ్మ మెడలో ఉన్న బంగారు పుస్తె,బంగారు గుండ్లు,చెవికమ్మలతో పాటు చేతిలో ఉన్న రు.ఐదువేల నగదును దోచుకున్నారు.ఆటోను అమిస్తాపూర్ దాటిన తర్వాత సాక్షి గణపతి ఆలయానికి సమీపంలో గిరిధారికి ముందర ఉన్న టేకు వనంలోకి దారి మళ్లించి ఇరువురు కలిసి రాములమ్మను కత్తితో బెదిరించి నిలువు దోపిడికి పాల్పడ్డారు.అరుస్తే చంపేస్తామని బెదిరించి హింసించి,భయపెట్టి ఆమెపై నగలు,కూరగాయల కోసం తెచ్చుకున్న నగదు దోచుకుని ఆమెను అక్కడే వదిలేశారు.రాములమ్మ లభోదిభోమంటూ భూత్పూర్‌కు చేరుకుని జరిగిన దారుణ సంఘటనను తన కుమారుడైన పిచ్చకుంట్ల బాల్‌రాజ్‌కు తెల్పగా,బాల్‌రాజు భూత్పూర్ పీఎస్‌లో ఫిర్యాదు చేయగా,భూత్పూర్ పీఎస్ ఎస్సై టి.చంద్రశేఖర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తును ప్రారంభించారు.సీసీ పుటేజీ సహాయంతో రెండ్రోజులుగా నిందితుల కోసం సీఐ రామకృష్ణ ఆదేశాల మేరకు గాలింపు చర్యలు చేపట్టారు.తేది 5(గురువారం)ఉదయం పదిగంటలకు జడ్చర్లలో దోచుకున్న నగల్ని సదరు దొంగలు విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా ఎస్సై చంద్రశేఖర్ ఇద్దరు హెచ్‌సీలు వెంకట్‌నాయక్,నాగరాజు,పీసీలు రాఘవేందర్,ఇబ్రహీంలతో కలిసి చాకచక్యంగా దొంగల్ని పట్టుకున్నట్లు డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ సందర్భంగా కేసును రెండ్రోజుల్లో చేజ్ నందున ఎస్సై చంద్రశేఖర్‌తో పాటు హెచ్‌సీలు వెంకట్‌నాయక్,నాగరాజులు,పీసీలు రాఘవేందర్,ఇబ్రహీంలకు ప్రోత్సాహకాలతో పాటు ప్రశంసా పత్రాలను డీఎస్పీ వెంకటేశ్వర్లు అందించారు. వీరిని ఈ సందర్భంగా అభినందించారు.ఈ సమావేశంలో భూత్పూర్ పోలీస్ సీఐ రామకృష్ణ, ఎస్సై టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్‌పర్సన్‌కు తపస్ సన్మానం

**నారాయణపేట, మార్చి 5 ప్రభాతవార్త :** నారాయణపేట మున్సిపల్ చైర్‌పర్సన్ కొండ శ్వేతా సత్య యాదవ్ రెండవ వార్డ్ కౌన్సిలర్ సౌజన్య కృష్ణారెడ్డిని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శాలువా, పూలమాలలతో వారికి సత్కారం చేశారు. ఈ సందర్భంగా నారాయణపేట అభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రస్తావిస్తూ విజన్ నారాయణపేట లక్ష్యాలను వారికి విన్నవించారు. జిల్లా అభివృద్ధికి అవసరమైన సమస్యలు, సూచనలను సంఘం నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షుడు నరసింహ, జిల్లా కార్యదర్శి రవీందర్ పాల్గొన్నారు. రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి షేర్ కృష్ణారెడ్డి, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ గుంపు బాల్రాజ్ కూడా హాజరయ్యారు జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సీతారాములు, గురునాథ్ రెడ్డి, తిరుపతయ్య, మాణిక్ ప్రభు, బాలప్ప, వెంకట్ రాములు, అంజయ్య పాల్గొన్నారు. అలాగే సౌభాగ్యలక్ష్మి, పద్మావతి, విజయలక్ష్మి తదితరులు హాజరయ్యారు. మండల నాయకులు రవికుమార్, లక్ష్మణ్, చిన్న నరసింహులు,అంబరీష్,రమేష్, కరుణాకర్, విశ్వేశ్వర్, వెంకటేష్, రాము, బాలమురళి, కృష్ణవేణి, ప్రియాంక, ఐశ్వర్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని సన్మానాన్ని విజయవంతం చేశారు.

## పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 5 ప్రభాతవార్త:** అసంపూర్తిగా మిగిలిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పనులను పూర్తి చేసి, వెంటనే ప్రభుత్వానికి అప్పజెప్పాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. నాగర్ కర్నూల్ మండల పరిధిలోని వనపట్ల, గన్యాగుల, పెద్ద ముద్దునూరు గ్రామాల్లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను గురువారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్ల వద్ద మిగిలి ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల పురోగతిని సమీక్షి ంచిన కలెక్టర్, పెండింగ్ పనులన్నింటినీ వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు సంబంధించిన పెయింటింగ్, ఎలక్ట్రికల్, డ్రైనేజీ వంటి పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులైన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అలాగే పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పిడి హౌసింగ్ సంగప్ప, నాగర్ కర్నూల్ ఎంపీడీవో, ఆయా గ్రామాల సర్పంచులు, తదితరులు ఉన్నారు.

## ఏపీకే ఫైల్స్ వెబ్‌సైట్లతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**నారాయణపేట జిల్లా ఎస్పీ డా.వినీత్**

**నారాయణ పేట, మార్చి 5 ప్రభాతవార్త :** ఏపీకే ఫైల్స్, తెలియని వెబ్‌సైట్లతో ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు నూతన పద్ధతులను ఉపయోగించి ప్రజలను మోసగిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లు, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్లు, లోన్ ఫ్రాడ్లు వంటి పద్ధతులతో మోసాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. వాట్సాప్ టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ద్వారా వచ్చే ఏపీకే ఫైల్స్‌ను డౌన్‌లోడ్ చేయకూడదని హెచ్చరించారు. అలాంటి ఫైల్స్ ద్వారా మొబైల్ ఫోన్ నియంత్రణ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. అలాగే తెలియని వెబ్‌సైట్లు, నకిలీ యాప్‌ల ద్వారా అధిక లాభాలు వస్తాయని నమ్మించి డబ్బులు పెట్టించుకునే మోసాలు జరుగుతున్నాయని తెలిపారు. మొదట ఎక్కువ లాభాలు చూపించి తరువాత డబ్బులు తీసుకునే అవకాశం ఇవ్వకుండా మోసం చేస్తున్నారని చెప్పారు. ప్రజలు ఇటువంటి మాయమాటలకు నమ్మి మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఒకవేళ సైబర్ నేరగాళ్ల చేత మోసపోయినట్లయితే వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు ఫోన్ చేయాలని లేదా సైబర్ క్రైమ్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ తెలిపారు. జిల్లాలో ప్రజలకు సైబర్ నేరాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు సూచించినట్లు చెప్పారు.

## మద్దూరు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ నేతల బహిష్కరణ

**మద్దూరు, మార్చి 5 ప్రభాతవార్త :** మద్దూరు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు ఎండి సలీం, జి.వీరరెడ్డి పై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటూ పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి బహిష్కరించినట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి తెలిపారు. పార్టీ నియమావళిని ఉల్లంఘించడం పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా వ్యవహరించడం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. పార్టీ క్రమశిక్షణకు భంగం కలిగించే చర్యలకు పాల్పడిన నేపథ్యంలో వారిపై చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో పార్టీ అభ్యర్థుల ఓటమికి కారణమయ్యారనే అభిప్రాయం వ్యక్తమైందని తెలిపారు. పార్టీ శ్రేయస్సు దృష్ట్యా క్రమశిక్షణ అత్యంత ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. పార్టీ ఆదర్శాలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని రాజేందర్ రెడ్డి హెచ్చరించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు పార్టీ నిర్ణయాలను గౌరవిస్తూ పనిచేయాలని సూచించారు.

## జిల్లాలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కృషి

**గద్వాల, మార్చి 5,ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్న పుణ్యక్షేత్రాలు, చరిత్రాత్మక ప్రదేశాలు, ప్రాజెక్టులను పర్యాటక ప్రాంతాలుగా మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.టూరిజం పాలసీలో భాగంగా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 27 స్పెషల్ టూరిజం ఏరియాలను ఇదివరకే ప్రకటించగా అందులో ఒకటైన జోగులాంబ గద్వాల జిల్లాలో పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు ఐ డెక్ (ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ కర్ణాటక లిమిటెడ్) ఆర్కిటెక్చర్స్ ప్రతిపాదనలపై గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత శాఖల అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అలంపూర్ ఆలయాల వద్ద ప్రసాద్ స్కీం, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఇప్పటికే పలు అభివృద్ధి పనులు చేశారని, భక్తులకు ఉపయోగపడే విధంగా నిర్మాణాలు, ఆలయాల వద్ద పచ్చదనం పెంచేందుకు అవసరమైన ప్రతిపాదనలు చేయాలని సూచించారు. అలంపూర్ క్రాస్ రోడ్ వద్ద యాత్రికుల వసతి సౌకర్యార్థం అవసరమైన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు చేయాలన్నారు. బీచుపల్లి ఆలయం వద్ద కృష్ణా నది మధ్యలో ఉన్న నిజాం కొండ ఐలాండ్ ను పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రతిపాదనలు చేయాలని సూచించారు. గద్వాల కోట బురుజుల అభివృద్ధితోపాటు కోట సందర్శనార్థం వచ్చే పర్యాటకులకు కావాల్సిన సౌకర్యాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. జూరాల ప్రాజెక్టు వద్ద ఇప్పటికే రూ.15 కోట్లతో థీమ్ పార్క్ ను నిర్మిస్తున్నందున, అవసరమైన ఇతర పర్యాటక నిర్మాణాలను చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. జూరాల



సమావేశంలో మాట్లాడుతున్నా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్

ప్రాజెక్టుతో పాటు బీచుపల్లి కృష్ణా నదిలో బోటింగ్ ఏర్పాటుకు పరిశీలించాలని సూచించారు. గద్వాల చేనేత చీరల ప్రత్యేకత వివరిస్తూ ఎక్స్పీరియన్స్ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు చేయాలన్నారు. జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలను వివరిస్తూ జాతీయ రహదారి 44 మీదుగా పలుచోట్ల ప్రచార బోర్డులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. జిల్లాలో పలు పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని, వీటిని అభివృద్ధి పరిచి విస్తృత ప్రచారం కల్పిస్తే పర్యాటక శాఖకు మంచి ఆదాయం సమకూరే అవకాశం ఉందన్నారు. ఐ డెక్ సంస్థ పర్యాటక శాఖను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసరావు, జిల్లా పర్యాటక శాఖ అధికారి కృష్ణయ్య, నీటి పారుదల శాఖ ఈఈ శ్రీనివాస్, టూరిజం డిప్యూటీ ఈఈ పర్సవేది, ఏఈ నరేష్, బీచుపల్లి ఆలయ ఈవో రామన్ గౌడ్, ఐ డెక్ సంస్థ ప్రతినిధులు గాబ్రియల్, సాత్విక, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం దృష్టికి ఉపాధ్యాయుల సమస్యలు ..

**పరిష్కారం చూపాలంటూ సీఎస్‌కు ఎమ్మెల్సీలు ఏవీఎన్ రెడ్డి, మల్క కొమరయ్య వినతి**

**మహబూబ్‌నగర్, మార్చి 5 ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, ఏవీఎన్ రెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం టిపియూఎస్ యూనియన్ నేతలతో కలిసి సెక్రెటేరియట్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఉపాధ్యాయుల ఈసమస్యలను గుర్తించి వెంటనే పరిష్కార మార్గాలు చూపాలని కోరారు. వినతిలో ప్రస్తావించిన అంశాలివే..1. ముఖ్యంగా అర్హత కలిగిన డీఎస్సీ2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం (ఓపిఎస్)ను తక్షణమే అమలు చేయాలి 2. మోడల్ స్కూల్స్ విలీనం: సుమారు 3000 మంది మోడల్ స్కూల్ బోధనా సిబ్బందిని విద్యాశాఖలో విలీనం చేసి, వారి నెలవారీ వేతనాలను 010 పద్దు ద్వారా చెల్లించాలి3. అలాగే. మోడల్ స్కూల్స్, కేజీబీవీలు, ఇతర రెసిడెన్షియల్ విద్యాసంస్థలలో పనిచేస్తున్న బోధనా, బోధనేతర సిబ్బందికి నగదు రహిత ఆరోగ్య పథకం (క్యాషిస్ల్ ఎంప్లాయిస్ హెల్త్ స్కీం ) అమలు చేయాలన్నారు. ఇందుకోసం ప్రతిపాదిత 1.5 కాంట్రిబ్యూషన్‌ను కొత్త పిఆర్‌సి అమలు అనంతరం మాత్రమే అమల్లోకి తేవాలి 4. ఇదిలా ఉంటే బివి 317 సవరణ జీవో అమలు చేయాలి. ఇందులో భాగంగా సుమారు 3200 మంది ఉపాధ్యాయులకు, అలాగే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీవిత భాగస్వాములకు శాశ్వత ఉపశమనం కల్పించేలా తగిన సవరణలు చేయాలి5. బి.వి. 190, బి.వి. 25: ఈ ప్రభుత్వ ఉత్తర్వుల అమలులో ఎదురవుతున్న సమస్యలను పరిగణలోకి తీసుకుని, ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా చేసి, తక్షణమే అమలు చేయాలి.6. స్టేక్ హోల్డర్ల అభిప్రాయాలు తీసుకోకుండా సమర్పించిన తెలంగాణ విద్యా కమిషన్ నివేదికను తక్షణమే నిలిపివేసి, అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని విజ్ఞప్తి వినతి పత్రం అందించిన వారిలో ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య , ఏవిఎన్ రెడ్డితోపాటు టిపియూఎస్ రాష్ట్ర అధ్యక్షులు వోడ్నాల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి తెల్కపల్లి పెంటయ్య ఉన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు పదవ తరగతి ఎంతో కీలకం

**మొదటి పేజీ తరువాయి భాగం..**

సంవత్సరంలో మన జిల్లా కనీసం టాప్ 15లో ఉండేలా ఫలితాలు రావాలంటే ఆయా విద్యాసంస్థల ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రతి పరీక్షకు నాలుగైదు రోజులు ఖాళీ ఉండటంతో ఆ సమయంలోను వివిధ సబ్జెక్టుల్లోని ముఖ్యమైన ప్రశ్నలను గురించి పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు కూడా తప్పనిసరిగా పరీక్షల మధ్యన వచ్చిన సమయాన్నిసద్వినియోగం చేసుకునేందుకు తమ విద్యాసంస్థల్లో ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులు తెలియజేసే ముఖ్యమైన అంశాలను శ్రద్ధగా సాధన చేసి మంచి మార్కులు పొందాలని ఆకాంక్షించారు.ఒత్తిడి, భయాన్ని వీడేందుకు ధ్యానం సాధన చేయాలి. పరీక్షలనగానే కొంత మంది విద్యార్థులు ఒత్తిడికిలోనై ఇబ్బంది పడుతున్నారని, భయాన్ని వీడేందుకు కొంత సమయాన్ని ప్రశాంతంగా ధ్యానం చేసేందుకు కేటాయించాలన్నారు. ఫలితంగా విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెరిగి తాము చదివిన పాఠ్యాంశాలు బాగా గుర్తు ఉంటాయన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో గత విద్యా సంవత్సరంలో రెండు శాతం విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదన్నారు. విద్యార్థులు పరీక్షలకు చిన్న చిన్న కారణాలతో గైర్హాజరు కావడం వలన ఆ ప్రభావం సంబంధిత విద్యాసంస్థల పాస్ శాతంపై పడుతుందన్నారు. ప్రతి విద్యాసంస్థలో వంద శాతం ఫలితాలు రావాలంటే ప్రతి విద్యార్థి అన్ని పరీక్షలకు హాజరు కావాలని సూచించారు. ఈ విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులను సంబంధిత పాఠశాలలో ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా కలిసి కౌన్సిలింగ్ నిర్వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు తగిన జాగ్రత్తలు పాటిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చు...విద్యార్థులు పరీక్షలు ముగిసే వరకు సెల్ ఫోన్స్‌కు, టీవీలకు దూరంగా ఉండాలన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకుంటూ, వేసవిని దృష్టిలో ఉంచుకొని తగినంత నీళ్లు తాగాలన్నారు. కనీసం 6 నుంచి 8 గంటల పాటు నిద్ర పోవాలని, రాత్రివేళ నిద్రపోకుండా మేలుకొంటే పరీక్ష రాసే సమయంలో ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ప్రాథమిక చికిత్స అందించేందుకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. విద్యార్థులకు అనుకోకుండా ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చినా అవసరమైన వైద్య సహాయం అందించబడుతుందన్నారు. విద్యార్థులు హాల్ టికెట్స్‌తో పాటు మంచి పెన్నులు, ఇతర అవసరమైన విద్యాసామాగ్రిని సిద్ధంగా ఉంచుకొని పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు నిర్దేశిత సమయం కంటే ముందుగానే చేరుకొని పరీక్ష సమయం ముగిసేంతవరకు అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలని సూచించారు. సమయం మిగిలితే రాసిన జవాబులన్నింటిని సరిచూసుకోవాలని, ఆయా సమాధానాలకు అవసరమైన శీర్షికలు, ఉపశీర్షికలు పెట్టడం వలన మంచి మార్కులు సాధించవచ్చన్నారు. మంచి చేతి వ్రాత కూడా ఎక్కువ మార్కులు సాధించేందుకు ఉపకరిస్తుందన్నారు. కేటగిరివారీగా టాపర్లకు సైకిళ్ల బహుమతి.జిల్లాలోని మండలాల వారీగా, కేజీబీవీలు, గురుకులాలు, జడ్పిహెచ్ఎస్, తదితర కేటగిరీల వారీగా పదవ తరగతి పరీక్షల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు సైకిళ్లను బహుమతిగా ఇవ్వనున్నట్లు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రకటించారు. తాను ఇదివరకు పనిచేసిన జనగామ జిల్లాలో గతేడాది పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఆయా కేటగిరీలలో టాపర్లుగా నిలిచిన సుమారు 300 మంది విద్యార్థులకు సైకిళ్లను బహుమతిగా ఇచ్చినట్లు పేర్కొన్నారు.విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేందుకే కలెక్టర్ వ్రాసిన లేఖల అందజేత. జిల్లా విద్యాశాఖ సౌజన్యంతో జిల్లాలోని అన్ని విద్యాసంస్థల పదవ తరగతి విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేందుకు తాను స్వయంగా రాసిన కలెక్టర్ సర్ లేఖను అందించడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి ఈ లేఖలోని ఏడు ముఖ్యాంశాలను చదివి ప్రేరణ పొందాలని ఆకాంక్షించారు. పదో తరగతి విద్యార్థులు పరీక్షలను ఎలాంటి ఇబ్బంది లేకుండా విజయవంతంగా రాయాలని ఈ సందర్భంగా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.500కు పైగా మార్కులు సాధించేందుకు కృషి చేయాలి. జోగులాంబ గద్వాల జిల్లా విద్యార్థులు ఎక్కువ శాతం 500 కు పైగా మార్కులు సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలు విద్యాసంస్థల విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ వారి మార్కుల లక్ష్యాన్ని సబ్జెక్టుల వారీగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం గద్వాల ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు, రచయిత అనిమోని మహేందర్ రాసిన అమర శ్రీ వ్యాకరణం పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి, డిపిఓ శ్రీకాంత్, సెక్టోరియల్ అధికారి మైఖేల్,2026 ఆయా సబ్జెక్టుల నిపుణులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తూముకుంట వాగును ఊడ్చేస్తున్న ఇసుక మాఫియా

**మొదటి పేజీ తరువాయి భాగం..**

దొడ్డి దారిన ఇసుకను తరలించడానికి వారే కారణం అంటున్నారు తక్షణమే మైనింగ్ రెవెన్యూ అధికారులు వీటిని అరికట్టాల్సినటువంటి అవసరం ఉందని వారు తెలియజేస్తున్నారు అదేవిధంగా ఇసుకను ఆన్లైన్ ద్వారా పర్మిషన్ ఇవ్వకుండా అరికట్ట లేకపోతే వాగులోనే కొన్ని మీటర్ల వెడల్పు పొడవు బిట్లవారిగా కేటాయించి వేలం వేస్తే ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయం వచ్చే అవకాశం ఉందని గ్రామస్తులు తెలుపుతున్నారు. రెవెన్యూ అధికారు వివరణ. వీపనగండ్ల మండల తహసిల్దార్ వరలక్ష్మిని ఈ విషయమై బుధవారం ఉదయం వివరణ కోరగా మాకు ఇసుక ట్రాక్టర్లు వాగులో ఉన్నట్లు విషయం తెలియదని అయితే వారు ఆన్లైన్లో ఫీజు కట్టుకున్నట్లు తెలుసు అని ఆఫ్లైన్ ఇవ్వడం లేదని ఆమె తెలిపారు. అయితే మంగళవారం రోజు సెలవు కాబట్టి ఆన్లైన్లో బందు ఉంటది అని ఆమె దృష్టికి తెలుపగా మంగళవారం బుధవారం ఏదేచ్ఛగా ట్రాక్టర్లతో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని తెలుపగా దానికి యంత్రాంగాన్ని పంపించి బందు చేస్తామని ఆమె వివరణ ఇచ్చారు. పోలీస్ అధికారుల వివరణ గత రెండు నెలల కిందట వీపనగండ్ల పోలీస్ స్టేషన్ కు వనపర్తి డిఎస్పి తనిఖీకి వచ్చిన సందర్భంగా అక్రమ ఇసుక విషయాన్ని ఆయన దృష్టికి తీసుకురాగా వాస్తవంగా అక్రమ ఇసుక ను అరికట్టడానికి రెవిన్యూ మైనింగ్ అధికారులు ఉన్నారు వారికి ఇబ్బంది ఏమైనా తనిఖీకి వెళ్లినప్పుడు కలుగుతే పోలీసు అధికారుల సహకారం తీసుకొని వెళ్లడం జరుగుతుందని వాస్తవంగా పోలీసులు వెళ్లి ఇసుక మాఫియాను అరికట్టడం సాధ్యం కాదని ఆయన తెలిపారు. అయితే ఈ సందర్భంగా అక్కడ శాంతిభద్రతలకు ఏమైనా విగాథం కలిగించే పరిస్థితి నెలకొనే అవసరం ఉంటుందని దానితో పోలీసు వాళ్ళు అక్కడికి వెళ్లి విషయాన్ని తెలుసుకొని రెవెన్యూ అధికారుల ఆదేశాలను సారం కేసులు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. 9 ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్న పోలీసులు గురువారం నాడు మండలంలోని తూముకుంట గ్రామంలో అర్ధరాత్రి వీపనగండ్ల ఎస్సై కే రాణి ఆధ్వర్యంలో ఇసుక తోడుకొని పోతున్న 9 ట్రాక్టర్లను పట్టుకున్నారు ఇందులో సర్పంచ్ పల్స రామన్ గౌడు వార్డు మెంబర్ల ట్రాక్టర్లు ఉన్నట్లు తెలిసింది అయితే ఈ తొమ్మిది డాక్టర్లపై అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు గమనించిన పోలీసులు ఆన్లైన్ పర్మిషన్లు ఏమైనా ఉన్నాయా అని ఆమె ఆరా తీశారు. అవి ఏవి లేకపోవడంతో వాటిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వీపనగండ్ల ఎస్ఐకే రాణి తెలిపారు ఆమెతోపాటు ఏఎస్ఐ వెంకట్ రెడ్డి కానిస్టేబుల్ మాసూం మరికొంతమందితో వెళ్లి ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తెలిపారు.

## ప్రజాపాలన పకడ్బందీగా అమలు చేయాలి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

కొరకు శ్రమదానం కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా మార్చి 15 వరకు ఆయా కార్యాలయాల్లో ఉన్న పెండింగ్ ఫైళ్లు యుద్ధప్రాతిపదికన క్లియర్ చేసి సంబంధిత లబ్ధిదారులకు సమాచారం వెళ్ళే విధంగా చూడాలని తెలియజేశారు. తమ తమ కార్యాలయాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా చేపట్టే ప్రతి పని ప్రజలకు స్పష్టంగా కనిపించాలని చెప్పారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని, ఎవరైనా అలసత్వానికి తావు ఇస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్. ఖీమ్యా నాయక్, జడ్పీ సిఈఓ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల నెరవేరింది

**మొదటి పేజీ తరువాయి భాగం..**

కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే పలు పథకాలు ప్రజలకు చేరవేసిందన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామని చెప్పారు. అనంతరం లబ్ధిదారులయిన రాజమూరి బాలేశ్వరి ఆంజనేయులుకు నూతన వస్త్రాలు ఎమ్మెల్యే సతీమణి కవిత మధుసూదన్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల సర్పంచ్ నరేష్ కుమార్, మాజీ సర్పంచ్ స్వప్న కిషన్ రావు, ఉప సర్పంచ్, వార్డ్ నెంబర్లు, మైనార్టీ అధ్యక్షులు నజీర్, ఓబీసీ అధ్యక్షులు ఆంజనేయులు, ప్రసాద్, ప్రభు, ఎల్లప్ప, రఫీ, కూర్మన్న, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచార యత్నానికి పాల్పడ్డ వారిపై ఫోక్సోకేసు నమోదు

**ఎస్సై వెంకట్ రెడ్డి**

**ఉప్పునుంతల, మార్చి 5 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో మైనర్ బాలికపై అత్యాచార యత్నానికి ఒడిగట్టిన అదే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు. ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి బుధవారం రాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాటక ప్రదర్శనను తిలకించి ఇంటికి వెళుతున్న క్రమంలో ఇద్దరు వ్యక్తులు బాలికను అడ్డగించి చేయి లాగి బలవంతం చేయడానికి ప్రయత్నించడంతో బాలిక గట్టిగా కేకలు వేసివారి నుంచి తప్పించుకొని జరిగిన విషయాన్ని బాధితురాలు తల్లిదండ్రులకు చెప్పడంతో వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## బహుమతులు అందజేత

**మహబూబ్‌నగర్, మార్చి 5 ప్రభాతవార్త:** పాలమూరు విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన యూనివర్సిటీ లెవెల్ క్రికెట్ పోటీలలో పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ ప్రథమ బహుమతి గెలుపొందగా ద్వితీయ బహుమతి ఎంసీఏ డిపార్ట్మెంట్ గెలుపొందారు. ప్రథమ బహుమతి గెలుపొందిన పొలిటికల్ సైన్స్ విద్యార్థులను పొలిటికల్ సైన్స్ హెచ్‌ఓడి డా. నాగం కుమారస్వామి అభినందించారు. కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు డా. వి. భూమయ్య డా. వి. విజయభాస్కర్, డా. సోమేశ్వర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## హిటాచి యజమానిపై చర్యలు తీసుకోండి : యంఆర్‌ఓ

**మాగనూర్, మార్చి 5 ప్రభాతవార్త:** రెవెన్యూ అధికారుల ఆధీనంలో ఉన్న హిటాచిని ఎవరి అనుమతి లేకుండా రాత్రి వేళలో తీసుకువెళ్లిన యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ సురేష్ కుమార్ గురువారం మాగనూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మండలంలోని అడవి సత్యారం గ్రామ శివారు పెద్దవాగు లో అనుమానస్పదంగా అధికారుల పరిధిలో ఉన్న హిటాచిని తీసుకెళ్లినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ బాబు తెలిపారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే

**మహబూబ్‌నగర్ మార్చి 5 ప్రభాతవార్త :**మహబూబ్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని రామయ్య బౌలిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మథీన్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్లిం సోదరుల చేత ఉపవాస దీక్షలు విరమింపజేశారు. అనంతరం మాట్లాడుతూ, రంజాన్ పవిత్ర మాసం శాంతి, సహనానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, కార్పొరేటర్లు ఫయాజ్, ముజీబ్, నాయకులు లీడర్ రఘు, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం



సమావేశంలో మాట్లాతున్న అధికారి జగ్గు నాయక్

**గద్వాల మార్చి 5, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గుంటుపల్లి గ్రామంలో వేదికలో ఆత్మ ఆధ్వర్యంలోని రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మా డైరెక్టర్ జగ్గు నాయక్ మాట్లాడుతూ రైతులు నాణ్యమైన, మెరుగైన జాతి విత్తనాలపై అవగాహన పెంచుకోవాలని, ముఖ్యంగా లైసెన్స్ లో ఉన్న ఫర్టిలైజర్ దుకాణాలలోనే మందులు కొనుగోలు చేయాలని, అదేవిధంగా కొన్నవాటికి వెంటనే రసీదు పొందాలని సూచించారు. న్యానో యూరియా వలన రైతులకు సాంప్రదాయ యూరియా కంటే ఎక్కువ మెలని,500 ఎం ఎల్ న్యానో యూరియా 45కిలోల యూరియాతో సమానమని,80 శాతం సాంప్రదాయ యూరియా కంటే ఎక్కువ మేలు చేస్తుందని తెలిపారు.స్ప్రే చేయడం వలన ఆకులు నేరుగాయూరియాను గ్రహిస్తాయని, 8నుండి పది రోజులు నిల్వ ఉంచుకుని మొక్కకు అందిస్తుందని తెలిపారు. న్యానో యూరియా ను క్రిమి సంహారక మందులతో కలిపి పిచికారీ చేయవచ్చు అని, దీంతో రైతులకు కూలీలు మిగులుతాయన్నారు. దళారులు లూసు పత్తి విత్తనాలుహెచ్ టీ అమ్ముతారని,ఇవి పర్యావరణానికి హాని కరమణి సూచించారు.అదేవిదంగా అయిల్ ఫామ్ అధికారి రాజశేఖర్ మాట్లాడుతూ అయిల్ ఫామ్ పంటలు రైతులకు ఏంతో లాబదాయాకమని అన్నారు.ఈ కార్యక్రమలో మండల వ్యవసాయ అధికారి ప్రతాప్ కుమార్, ఏ ఈ ఓ లు రవికుమార్, ఆధికారులు శిరీస్,శశిదర్, రంగారెడ్డి,గ్రామ సర్పంచ్ శివ కుమార్, ఉప సర్పంచ్ రాముడు రైతులు తదితరులు పాల్గొన్నారు.